# పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, పక్కాగా చేపట్టాలి
- రెండో రోజు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు
- జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్

4




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం

08-03-2026

సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 78

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 11








# మహిళా నీకు వందనం

## అవకాశాలే లేవన్న చోట ఆకాశంలో సగమై

### వంట గదికే 'ఆమె'ను అంకితం చేద్దామని చూస్తే అంతరిక్షంలో దూసుకెళ్లింది



-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్

- సమాజ ప్రగతికి బలమైన పునాది ఆమె
- అన్నిరంగాల్లోనూ రాణిస్తున్న అతివాలోకం
- పాలనాధికారులు, రాజకీయాల్లోనూ ఆమెకే అందలం
- సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర..
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

3

సృష్టికి మూలం స్త్రీ. ఆమె శక్తియుక్తులు అపారం. ఆమె ఓ ప్రేరణ.. ఓ లాలన. ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారు. అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా.. ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురు చూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందంజలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే 'ఆమె'ను అంకితం చేద్దామని చూస్తే అంతరిక్షంలో దూసుకెళ్లింది. వాకిలి దాటొద్దని ఆంక్షలు పెడితే ఆవలి హద్దులు దాటి అవనిని జయించింది. అణచివేత నుంచి ఆత్మవిశ్వాసం వైపు పయనించింది. వంటింటి నుంచి విశ్వానికి ఎదిగింది. ఆమె ప్రస్థానం అంతా ఇంతా కాదు.. ఏ రంగమైనా నేనే మేటి అని నిరూపించిన తెగువ, తెలివి ఆమెది. నేడు ఆమె పండుగ. అదే.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

- మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)



డాక్టర్ సంపద ప్రముఖ గైనకాలజిస్ట్



సునీతా రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే



కానుగు రాధిక భూపతి రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్, మెదక్



విజయశాంతి, మెదక్ మాజీ ఎంపీ



పద్మా దేవేందర్ రెడ్డి మాజీ డిప్యూటీ స్పీకర్

## అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించరా?

- ఆర్ వెంకటాపూర్ లో జరిగిన అభివృద్ధి పనులకు ఎంపీకి ఆహ్వానం లేదు
- మరోసారి ఇలా చేస్తే శిలాఫలకాలు కూలుస్తాం
- ఎమ్మెల్యే కార్యక్రమాలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అబద్ధపు మోసాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు

2



## బాధితులకు న్యాయం చేస్తాం


జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం

- రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

4

## భక్తి శోభలో బొంతపల్లి

- ప్రారంభం కానున్న వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాలకు బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం ముస్తాబు
- ఈనెల 8 నుండి 16 వరకు
- చురుకుగా సాగుతున్న ఏర్పాట్లు



5





## యువతే దేశ భవిష్యత్తు!

- దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

2

మెదక్, మార్చి07(సిరిన్యూస్) దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే దాగి ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమంలో భాగంగా "50 ఇయర్స్ అఫ్ ఎమర్జెన్సీ - లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ "అంశంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ప్రొటోకాల్ పాటించరా?

- ఆర్ వెంకటాపూర్ లో జరిగిన అభివృద్ధి పనులకు ఎంపీకి ఆహ్వానం లేదు
- మరోసారి ఇలా చేస్తే శిలాఫలకాలు కూలుస్తాం
- ఎమ్మెల్యే కార్యక్రమాలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అబద్ధపు మోసాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు తీవ్ర విమర్శలు




**రామాయంపేట, మార్చి 7 (సిరి న్యూస్** )మోసాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు ఆరోపించారు.. శనివారం ఆయన విలేకరితో మాట్లాడుతూ రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా మెదక్ అసెంబ్లీలో అనేక మండలాలలో గ్రామ పంచాయతీల నిర్మాణము, అంగన్వాడీల నిర్మాణము కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగింది . దానిలో భాగంగానే శుక్రవారం నాడు రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిర్మాణం 20 లక్షలు అంగన్వాడీ కేంద్రానికి ఎనిమిది లక్షలు మంజూరు కావడం జరిగింది. ఇవి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులు కానీ ఈ ప్రజా పాలన పేరిట స్థానిక ఎమ్మెల్యే పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను పిలువకపోవడం ఇది ఫోటో ఉల్లంఘన కిందికి వస్తుందని రాగి రాములు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఎంపీ కష్టపడి కృషిచేసి సుమారుగా తన పరిధిలో రెండు కోట్ల 97 రూపాయలు మంజూరు చేయించిన ఘనత ఎంపి గారిదన్నారు. ఎంపీ ని విస్మరించి ప్రోటోకాల్ ను పక్కనపెట్టి వెంకటాపూర్ ఆర్ గ్రామంలో పనులను ప్రారంభించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా కండిస్తుందన్నారు. ఈ విషయంలో స్థానిక ఎంపీడీవో, ఎంఆర్ఓ బాధ్యత వహించాలి. కనీసం ఎంపి కి సమాచారం కూడా ఇవ్వకపోవడం అధికారుల బాధ్యత నిర్లక్ష్యమన్నారు. ఇంత దారుణంగా సొమ్మొకడిది సోకొకడిది.కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి మంజూరైన నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు చూపించుకుంటూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారు. ఒక్క రూపాయి అంటే ఒక్క రూపాయి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లేదు.ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క నయా పైసా కూడా గ్రామపంచాయతీలో గాని మున్సిపాలిటీలకు గాని ఇచ్చిన పాపాన పోలేదు. 14 ఫైనాన్స్ మరియు 15 ఫైనాన్స్ కింద ఇచ్చిన నిధులను గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నాయి ఈ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం అనేది శోచనీయమని రాగి రాములు తెలిపారు . గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల తర్వాత కోట్ల రూపాయల నిధులు కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగింది . అవే కాకుండా ఎన్ ఆర్ జి ఎస్ కింద కోట్ల రూపాయలను ఈ మెదక్ జిల్లాకు మంజూరు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వము దన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు ఇచ్చిన ఎంపీ రఘునందన్ రావు ను అభివృద్ధి కార్యక్రమాలకు పిలవకపోవడం సహించరాని విషయం తెలిపారు. భవిష్యత్తులో ఇలాగే జరిగితే శీలా పలకాలు కూల్చితామని ఆయన హెచ్చరించారు. ప్రోటోకాల్ విషయంలో స్థానిక కలెక్టర్ చొరవ తీసుకోవాలని, మళ్లీ ఇటువంటి విషయం కనుక పునరావృతం అయితే ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటామని, స్థానిక ఎమ్మెల్యే ఒక ప్రజా ప్రతినిధి అయి కూడా ..... మరో ప్రజా ప్రతినిధి అయిన ఎంపీ ని పిలవకుండా పనులను ప్రారంభించడం అనేది చాలా బాధాకరం.. మా కార్యకర్తలు ఎక్కడెక్కడ అడ్డుకోవడం కూడా జరుగుతుందన్నారు.దీనికి కలెక్టర్ కూడా బాధ్యత వహించవలసి వస్తుందని రాగి రాములు స్పష్టంగా తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో లక్ష్మాపూర్ సర్పంచ్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,మాజీ మండలాధ్యక్షుడు దయానంద రెడ్డి,అక్కన్నపేట మాజీ సర్పంచ్ సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.










# యువతే దేశ భవిష్యత్తు!

- దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్, మార్చి07 (సిరిన్యూస్) దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే దాగి ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -2026 కార్యక్రమంలో భాగంగా “50 ఇయర్స్ అఫ్ ఎమర్జెన్సీ - లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ ”అంశంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. 1975లో అమలైన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని, ఆ కాలం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అనేక పాఠాలు నేర్పిందన్నారు. యువత దేశ చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, చర్చా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమాజ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించే అవకాశాన్ని ఇలాంటి కార్యక్రమాలు కల్పిస్తాయని అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అలాగే యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహిళా నీకు వందనం

## అవకాశాలే లేవన్న చోట ఆకాశంలో సగమై

### వంట గదికే 'ఆమె'ను అంకితం చేద్దామని చూస్తే అంతరిక్షంలో దూసుకెళ్లింది

- సమాజ ప్రగతికి బలమైన పునాది ఆమె
- అన్నిరంగాల్లోనూ రాణిస్తున్న అతివాలోకం
- పాలనాధికారులు, రాజకీయాల్లోనూ ఆమెకే అందలం
- సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర..
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### సమాజాభివృద్ధికి మహిళల పాత్ర కీలకం.. –జిల్లా కలెకర్ ప్రతిమా సింగ్ మెదక్



కుటుంబాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళ. ఆమె విద్యా వంతురాలైతే కుటుంబం మాత్రమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. బాలికలకు విద్య, మహిళలకు ఉపాధి అవకాశాలు,భద్రత కల్పించడం ద్వారా దేశ అభివృద్ధి కి మరింత వేగవంతం అవుతుంది

**మెదక్ ప్రతినిధి, మార్చి 7(సిరిన్యూస్) :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. అది మహిళల హక్కులు, సమానత్వం, గౌరవం కోసం జరిగిన దీర్ఘకాల పోరాటానికి ప్రతీక. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి సమాన హక్కులు కల్పించేందుకు ఇంకా ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మహిళా దినోత్సవం సమాజాన్ని ఆలోచింపజేసే ఒక ముఖ్యమైన సందర్భం. చరిత్రను పరిశీలిస్తే మహిళలు అనేక కష్టాలను ఎదుర్కొంటూ తమ హక్కుల కోసం పోరాడిన ఉదాహరణలు కనిపిస్తాయి. 1908లో అమెరికాలో మహిళా కార్మికులు తక్కువ వేతనాలు, అధిక పని గంటలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టడం మహిళా హక్కుల పోరాటానికి నాంది పలికింది. అనంతరం ప్రపంచ వ్యాప్తంగా మహిళల సమాన హక్కుల కోసం ఉద్యమాలు విస్తరించాయి. చివరకు ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా అధికారికంగా గుర్తించింది. ఇప్పటి పరిస్థితులను పరిశీలిస్తే మహిళలు అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధిస్తున్నారని చెప్పాలి. విద్య, వైద్యం, విజ్ఞానం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం వంటి రంగాల్లో మహిళలు అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారు. ఒకప్పుడు ఇంటి గడప దాటని మహిళలు నేడు అంతరిక్ష పరిశోధనల నుంచి దేశ పాలన వరకు తమ ప్రతిభను చాటుతున్నారు. భారత దేశంలో కూడా మహిళలు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవుల్లో సేవలందిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే మహిళల అభివృద్ధి పూర్తిగా సాధించబడిందని చెప్పడానికి ఇంకా చాలా దూరం ఉంది. మహిళలపై హింస, లింగ వివక్ష, సమాన వేతనం లోపం, ఉద్యోగ అవకాశాల్లో అసమానతలు వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులను మార్చేందుకు ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం కూడా బాధ్యత వహించాలి. మహిళా సాధికారతకు విద్య ప్రధాన సాధనం. బాలికలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబులుగా మారగలరు. అదే సమయంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, భద్రత కల్పించడం కూడా అత్యంత అవసరం. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి స్థాయిలో మహిళలను గౌరవించే సంస్కృతి పెంపొందితేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది.మహిళ ఒక కుటుంబానికి మాత్రమే కాదు సమాజానికి మార్గదర్శి. ఆమె ఆత్మవిశ్వాసం, కృషి, సంకల్పం సమాజ అభివృద్ధికి బలమైన పునాది. మహిళల ప్రతిభను గుర్తించి వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల విజయాలను గౌరవించడమే కాకుండా, వారికి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి సమాజం తీసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది. మహిళల సాధికారతే నిజమైన సమాజ పురోగతికి మార్గం అనే సత్యాన్ని మనమందరం గుర్తుంచుకోవాలి.

### సమానత్వం కోసం సమాజం బాధ్యత.. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన చాలా ముజ్యమైనది. బాలికలకు మంచి విద్య, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, భద్రత కల్పించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుంది.మహిళలను గౌరవించడం, సమాన అవకాశాలు కల్పించిడం ప్రతి ఒక్కరి బాధ్యత .

### మహిళా దినోత్సవం ఒక వేడుక కాదు డాకర్ సంపద ప్రముఖ గైనకాలజిస్ట్




అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు. సమానత్వం కోసం మనం తీసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేసే రోజు మహిళల శక్తి, ప్రతిభ, కృషి సమాజ అభివృద్ధి కి పునాది అని గుర్తించి వారికి గౌరవం మరియు సమాన హక్కులు కల్పించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

### మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం.. కానుగు రాధిక, మున్సిపల్ చైర్ పర్సన్. మెదక్ మున్సిపాలిటీ.



మహిళా సాధికారత లేకుండా అభివృద్ధి అసాధ్యం.మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. మహిళా దినోత్సవం మహిళల హక్కులపై అవగాహన పెంచే ముఖ్యమైన రోజు. బాలికలకు నాణ్యమైన విద్య అందించడం మహిళా సాధికారతకు మొదటి అడుగులు పడుతాయి. ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుంది. మహిళలపై హింస పూర్తిగా తొలగినప్పుడే నిజమైన మహిళా స్వాతంత్ర్యం సాధ్యం.

### మహిళలకు భద్రత, గౌరవం కల్పించడం సమాజ బాధ్యత... సునీతా రెడి ఎమ్మెల్యే నర్సాపూర్



మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతున్నారని ప్రపంచం గుర్తిస్తోంది. సమాన వేతనం, సమాన అవకాశాలు మహిళల హక్కులు కల్పించాలి. స్వయం సహాయక సంఘాల గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వలాంబన అవసరం.వ్యవసాయంలో మహిళల కృషి ఎంతో ఉన్నప్పటికీ గుర్తింపు ఇంకా పెరగాలి. మహిళలపై వివక్ష పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉంది.

### మహిళా దినోత్సవం అంటే ఒక్క రోజు సెలబ్రేషన్ కాదు.. విజయశాంతి, మెదక్ మాజీ ఎంపీ



మహిళల కృషి, హక్కులు, సమానత్వం గురించి మళ్లీ మళ్లీ మనకు గుర్తు చేసే అవకాశంలాంటి రోజు. ప్రతి ఇంట్లో, ప్రతి ఆఫీసులో, ప్రతి చోట మహిళా గౌరవం ఒక రోజు కాదని, అన్ని రోజులు ఉండాలని మనసులో పెట్టుకోవాలి. మహిళా దినోత్సవం పేరుతో శుభాకాంక్షలు పంపడం కంటే, మన చుట్టూ ఉన్న అమ్మ, అక్క, చెల్లి, భార్య, స్నేహితురాలి భావాలను నిజంగా వినడం, అర్థం చేసుకోవడం అసలైన సెలబ్రేషన్.లింగ సమానత్వం, భద్రత, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన ఇవన్నీ మహిళల హక్కులు, ఇవి నెరవేరే దిశగా చిన్నప్పటి నుంచి మన ఆలోచన మారాలి.

# బాధితులకు న్యాయం చేస్తాం

### జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం

- **రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి**
- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, మార్చి 7, (సిరి న్యూస్):**జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బిహెచ్ఎల్ చౌరస్తా నుండి రుద్రారం గ్రామ శివారు వరకు చేపడుతున్న పనుల్లో భూములు, ఇల్లు, దుకాణ సముదాయాలు నష్టపోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం చేస్తామని.. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల పై శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం వార్డు కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో రెండు వైపులా 100 ఫీట్ల చొప్పున రహదారి నిర్మాణం చేపడుతున్నారని.. ఇదే విధానం రుద్రారంలో అమలు అయితే ప్రజలు విలువైన ఆస్తులు కోల్పోయే దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రహదారి విస్తరణలో రుద్రారం పరిధిలో మొత్తం 78 ఆస్తులకు విఘాతం కలుగుతోందని తెలిపారు.ప్రజల విజ్ఞప్తి మేరకు 50 లేదా 60 ఫీట్ల వరకే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. దీంతో పాటు రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారంతో పాటు.. స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామని జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ తెలిపారు. దీంతో పాటు ఆస్తులు కోల్పోతున్న బాధితులకు గ్రామంలో మరో చోట స్థలాలు కేటాయించేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆర్డీవో పాండు తెలిపారు. ఈ అంశంలో గ్రామస్తులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా అందించారు.

### రహదారి విస్తరణల జాప్యం పైన ఎమ్మెల్యే ఆగ్రహం





జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన మేరకు జరగడం లేదని.. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని కోరారు. స్థానిక అధికారుల సహకారం తీసుకోవడంతో పాటు.. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పాండు, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత. జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ డిఈ రామకృష్ణ, విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, తాసిల్దార్ హరిబాబు, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, రుద్రారం కౌన్సిలర్లు పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ ఫైళ్ల పై ప్రత్యేక ద్రుష్టి

- **ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, పక్కాగా చేపట్టాలి.**
- **రెండో రోజు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు**
- **జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్**

**మెదక్, మార్చి 07(సిరిన్యూస్)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్ లో నిర్వహించిన పరిశుభ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాల ని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

- **గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**
- **వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి**
- **గుమ్మడిదలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**గుమ్మడిదల, మార్చి 7( సిరి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లకు సిబ్బందికి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంతో పాటు వారి సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవరన్ రెడ్డి, కౌన్సిలర్లు పొన్నాల ప్రమీల, చప్పటి పద్మ, మద్ది సోనీ, ఆకుల మాధవి, సరెడ్డి గారి పద్మ, అభిశెట్టి రాజశేఖర్, కత్తుల రమేష్, మాజీ సభ్యురాలు లలిత, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### మహిళా సిబ్బందికి సన్మానం

గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో మున్సిపాలిటీ సిబ్బంది కట్టుబడి ఉన్నారని చెప్పారు. అనంతరం మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందించారు.




# భక్తి శోభలో బొంతపల్లి

- ప్రారంభం కానున్న వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాలకు బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం ముస్తాబు
- ఈనెల 8 నుండి 16 వరకు
- చురుకుగా సాగుతున్న ఏర్పాట్లు



సిరి న్యూస్, గుమ్మడిదల

**రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉగ్ర పుత్రుడు అగ్ని పుత్రుడుగా పేరుపొందిన శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతుంది. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈనెల 8 వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాలైనా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలవుతారు.**



## బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయ చరిత్ర

శ్రీ భద్రకాళీ సైత వీరభద్ర స్వామి ఆలయం నేటికి శైవ క్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతుంది 2 సంవత్సరాలకు పైబడిన చరిత్ర. దక్ష ప్రజా ప్రతిని వీరభద్ర స్వామి శిక్షింప అతడి అనుచరులు దట్టమైన అడవిలోకి చేరారు. కాకతీయ భైరసారులు సరుకుల ను బండ్లపై నింపుకొని వెళుతుండగా బొంతపల్లి ప్రాంతానికి రాగానే బండ్ల కదలిక ఆగిపోయి ఎంతకు ముందుకు సాగలేదు అంతలో చీకటి పడటంతో ఇక్కడే బండ్లను నిలుపుకొని నిద్రించారు. రాత్రి వారికి వీరభద్ర స్వామి స్వప్నంలో కనిపించి దగ్గర్లో పుట్ట తవ్వితే అందులో విగ్రహం లభిస్తుందని వాటిని భక్తిశ్రద్ధలతో పూజించి ప్రదర్శించాలని ఆదేశించి మాయమైనట్లు చరిత్ర చెబుతుంది చివరికి వారు తెల్లవారు జామున ఆ పుట్టను వెతుకుతూ వెతుకుతూ ఉండగా మంబాపూర్ దట్టమైన అటవీ ప్రాంతంలోని సుగ్గట్టు వద్ద పుట్టకనిపించింది దానిని తవ్వగా అందులో విగ్రహం కనిపించింది ఆ విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. రాను రాను అది ఆలయంగా రూపుదిద్దుకుంది భక్తులు ఈ ప్రాంతాన్ని పల్లెగా ఏర్పాటు చేసుకున్నారు అది రాను రాను వీరన్న గూడెం గా మారింది ఈ స్వామివారి పేరున ఒక చెరువును తవ్వించారు దానికి వీరన్న చెరువుగా నామకరణం చేశారు ఆలయం చుట్టూ వృక్షములతో దట్టమైన అడవి బొంత లాగా ఉన్నందున ఈ గ్రామానికి రాను రాను బొంతపల్లిగా పేరు స్థిరపడిపోయింది.

## బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 16 వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు ఈనెల 8న ఉదయం నుంచి రాత్రి వరకు పూజా కార్యక్రమాలతో పాటు నందిశ్వర వాహన సేవ, 9న అశ్వవాహన సేవ, 10 న హంస వాహన సేవ, 11 న బృంగేశ్వర వాహన సేవ, 12 న పొన్నవాహన సేవ అగ్నిగుండాలు, 13 న గజవాహన సేవ అమ్మవారికి ఎదురుకోళ్లతో పాటు కళ్యాణోత్సవం, 14 న స్వామివారి రథోత్సవం, 15 న, దోపు సేవ మిరిమిడి, పూర్ణాహుతి, నాకబలి, 16 న ఏకాంత సేవ డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వారు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆలయానికి ఎలా వెళ్లాలి

ఆలయానికి హైదరాబాద్ బాలానగర్ ప్రాంతాల నుండి రావాలనుకున్న వారికి నేరుగా మెదక్, బోధన్, బాన్సువాడ, జీడిమెట్ల డిపోలకు చెందిన బస్సులు వయా నర్సాపూర్ పోయే బస్సులలో వచ్చి బొంతపల్లి కమాన్ వద్ద దిగాలి. గజ్వేల్, సంగారెడ్డి, ఎల్లారెడ్డి నుండి వచ్చే వారికి నర్సాపూర్ మీదుగా వచ్చి బొంతపల్లి కమాన్ వద్ద దిగాలి. సంగారెడ్డి పటాన్ చెరువు నుండి రావాలనుకున్నవారు కొడకంచి, శివానగర్, జిన్నారం మీదుగా ఆలయానికి బస్సు సౌకర్యం కలదు. దేవాలయానికి బొంతపల్లి కమాన్



## భక్తులకు ఇబ్బందులు కదకుండా చర్యలు
## చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి



బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. తన చాంబర్ లో సిరి న్యూస్ తో మాట్లాడుతూ ఎండాకాలం అయినందున భక్తులకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు అగ్నిగుండాలకు కళ్యాణోత్సవానికి రథోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# మద్దతు కాదు, సమానత్వం కావాలి



**పటాన్ చెరు, మార్చి 7, (సిరి న్యూస్):** మహిళలు సమాజ మద్దతును కాక, పురుషులతో పాటు సమానత్వాన్ని కోరుకుంటున్నట్టు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు స్పష్టీకరించారు. 'లాభం కోసం ఇవ్వండి' (గివ్ టు గెయిన్) అనే ఇతివృత్తంతో గీతం మహిళా సాధికారత సెల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చ జరిగింది. ఇందులో వింగ్ కమాండర్లు-దుండిగల్ ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి స్నేహ సింగ్, బేగంపేట ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి సహీనా ఖాన్, అరియటిస్ వ్యవస్థాపకురాలు పరిమళ అలమూరి, గీతం పూర్వ విద్యార్థిని-మెర్స్క్ ఇంజనీరింగ్ మేనేజర్ చావలి సుమన వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. చర్చ సందర్భంగా, వింగ్ కమాండర్ స్నేహ సింగ్ మాట్లాడుతూ, మహిళలు తమను సమానంగా చూడాలని, వారి ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. వైమానిక దళంలో చేరాలనే తన నిర్ణయం దృఢ సంకల్పం నుంచి వచ్చిందే తప్ప, ఏదో అవకాశం వచ్చిందని కాదన్నారు. తన కెరీర్ లో లింగ వివక్షను ఎదుర్కొన లేదని, వృత్తిపరంగా తాను రాణించడానికి ఎందరో పురుష మార్గదర్శులు సహకరించినట్టు సుమన తెలిపారు. సాయుధ దళాలలో విజయం సమష్టి కృషి, వృత్తి నైపుణ్యం మీద ఆధారపడి ఉంటాయని, అక్కడి బాధ్యతలు లింగభేదాలను చూడవని వింగ్ కమాండ్ సహీనా ఖాన్ చెప్పారు. విషయ నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను పరిమళ నొక్కి చెబుతూ, జ్ఞానంపై పట్టు గౌరవం, గుర్తింపును పొందుతాయన్నారు. భారతదేశ పురాతన జ్ఞాన వ్యవస్థల నుంచి నేర్చుకోవాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి ఆధునిక సందర్భాలకు అనుగుణంగా వాటిని మార్చుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. భారత వాయుసేనలో మహిళల అభివృద్ధి చెందుతున్న పాత్ర గురించి స్నేహ మాట్లాడుతూ, ఒకప్పుడు ఈ దళం పురుషాధిక్యంలో ఉన్నప్పటికీ, యుద్ధ పైలెట్లుగా, సీనియర్ నాయకత్వ పదవులతో సహా మహిళలు ఇప్పుడు గణనీయంగా రాణిస్తున్నట్టు తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, స్థితిస్థాపకత వ్యక్తులు లింగంతో సంబంధం లేకుండా సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. ప్రేక్షకుల ప్రశ్నలకు ప్యానెలిస్టులు సమాధానమిస్తూ, ప్రజల దృక్పథాలను అర్థం చేసుకోవడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం, స్వీయచౌరవ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు బాధ్యత వహించాలని, ఫలితాలను అందించడంపై దృష్టి సారించాలని ప్రోత్సహించారు. సామర్థ్యం, పనితీరు చివరికి విజయాన్ని నిర్వచిస్తాయన్నారు. ఈ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, గీతం నాయకత్వ పాత్రలలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు, సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కప్ పికిల్ బాల్ పోటీలలో మూడు బంగారు పతకాలు గెలుచుకున్న బీఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజును సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహార విందుతో వేడుకలు ముగిశాయి.

# మహిళల శక్తి సమాజ ప్రగతికి ఆధారం

- **మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి**
- **మహిళా సిబ్బందితో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**


**గుమ్మడిదల, మార్చి 7 (సిరి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహిళా కౌన్సిలర్లు, మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ప్రధాన శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రజా పరిపాలనలోనూ మహిళల పాత్ర రోజురోజుకు విస్తరిస్తోందన్నారు. విద్య, ఉపాధి, పరిపాలన, సేవా రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించినప్పుడే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నాల ప్రమీల, చప్పటి పద్మ, మద్ది సోనీ, ఆకుల మాధవి, సారెడ్డి పద్మ, గిద్దె విజయలక్ష్మి, తుపాకుల రాధికతో పాటు మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# రాజకీయాలు తాత్కాలికం స్నేహం శాశ్వతం

- **రాజకీయాలకు అతీతంగా నిలిచిన అనుబంధం**
- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు**

గుమ్మడిదల,మార్చి 7 (సిరి న్యూస్ ): ఆ ఇద్దరు ఒకే వార్డులో పోటీదారు. ఇద్దరు ప్రధాన పార్టీలలో కీలక పాత్ర పోషిస్తున్నారు ఒక మాజీ జెడ్పిటిసి అయితే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ ఇద్దరు గుమ్మడిదల మున్సిపాలిటీలో 11వ వార్డులో కౌన్సిలర్ గా నువ్వా నేనా అంటూ పోటీలో పాల్గొన్నారు. కేవలం గుమ్మడిదలలో రాజకీయం అనేది ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుండి ప్రభుత్వం ఎత్తివేసే వరకు మాత్రమే రాజకీయంగా బలాబలాలను చూపించుకుంటారు. మరుసటి రోజు నుండి అంతా స్నేహ పూర్వకమే. ఏ రాజకీయ పార్టీ నాయకులైన ఒకటిగా కలిసిపోయి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఉండడం గుమ్మడిదలలో సహజంగా కనిపిస్తది.గుమ్మడిదలలో రాజకీయ పోటీ మధ్య స్నేహానికి ప్రాధాన్యం ఇచ్చిన సంఘటన ఆకట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు గత మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు నుంచి ప్రత్యర్థులుగా పోటీ చేశారు. ఒకే వార్డులో పోటీ చేయడంతో ప్రచారం ఉత్కంఠభరితంగా సాగింది. చివరకు ప్రజల తీర్పుతో కుమార్ గౌడ్ విజయం సాధించారు. ఎన్నికల పోటీ ముగిసినా ఇద్దరి మధ్య వ్యక్తిగత అనుబంధం దెబ్బతినలేదు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని కొనసాగిస్తూ స్నేహాన్ని నిలబెట్టుకున్నారు. ప్రచార సమయంలో రాజకీయ విమర్శలు జరిగినా వ్యక్తిగత సంబంధాలను దూరం పెట్టకుండా వ్యవహరించారు. అనంతరం కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో నర్సింగ్ రావు చైర్మన్ కుమార్ గౌడ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ప్రత్యర్థులుగా పోటీ చేసి మిత్రులుగా నిలిచిన ఈ ఘటన రాజకీయాలకు అతీతంగా స్నేహబంధం ఎలా ఉండాలనే దానికి ఉదాహరణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ సరెడ్డి గారి పద్మ రెడ్డి, కత్తుల రమేష్ నాయకులు మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొనారు.





# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రామ చంద్ర పురం, మార్చి 7, (సిరి న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవము పురస్కరించు కొని శని వారం నాడు రాంచంద్రాపురం మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కాచిరెడ్డిపల్లి లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాచిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత ను, ఉపాధ్యాయురాలు (వి వి లు) సుష్మిత, వినితలను, పాఠశాల ఆయమ్మ శ్రీమతి పెంటమ్మల ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమం తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయు ల సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి మాట్లాడుతూ... తల్లే శిశువుకు మొదటి గురువు, స్నేహితులని, ఎక్కడైతే మహిళలు గౌరవింప బడుతారో అక్కడే దేవతలు కొలువై ఉంటారన్నారు. ఎక్కడైతే మహిళలకు గౌరవం ఉండదో, అక్కడ చేసే ఏ పనులయినా సత్ఫలితాలనివ్వవని అన్నారు. మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ అనే అర్యోక్తి లో సైతం ఈ సృష్టికి మూలమైన తల్లినే ప్రథమ దైవంగా పేర్కొనడం జరిగిందన్నారు. పద్యాన్ని చదివి విద్యార్థులకు వినిపించడం ద్వారా స్త్రీ మూర్తి యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉధ్యాయులు కే. చంద్రశేకర్ మాట్లాడుతూ తల్లే దైవమని, కుటుంబ అభివృద్ధిలో మహిళలు కీలక భాగస్వాములని, వారిని ఎల్లప్పుడూ గౌరవిస్తూనే, వారికీ సముచిత స్థానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదే ప్రాంగణం లోని మరో ప్రాథమిక పాఠశాల వడ్డెర బస్తి ప్రధానోపాధ్యాయులు ఆర్. నర్సింగ రావు, ఉపాధ్యాయులు ఏ. కృష్ణయ్య, జి శ్రీను లు పాల్గొని సన్మాన గ్రహీతలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కాచిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు పి. సరిత మాట్లాడుతూ .. తమను ఈ విధంగా ఉచిత రితిన సన్మానించి అభినందనలు తెలిపిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి





**సిద్దిపేట మార్చి 7( సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం ముందు.. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల తో కలిసి ధర్నా నిర్వహించారు MLC, ప్రముఖ గాయకుడు దేశపతి శ్రీనివాస్.. ఈ ధర్నాలో రైతులు.. బి ఆర్ ఎస్ నేతలు నాయకులు.. కార్యకర్తలు హాజరయ్యారు.. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతు..పంటపొలాల్లో ఉండాల్సిన రైతులు రోడ్ల మీద ఉన్నారని పదేండ్ల KCR పాలనలో రైతులు ఏనాడు రోడ్ల మీదికి రాలేదని, సమైక్య ఆంధ్ర లో ఉన్న రోజులు మళ్ళీ వచ్చినాయని ఆరోజులను రేవంత్ తెచ్చాడన్నారు.. రేవంత్ రెడ్డి రంగు బయట పడుతున్నదని సమైక్య ఆంధ్ర లో తెలంగాణ రైతులు అష్టకష్టాలు పడ్డారని నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ ల కట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకొనిపోయింండ్రు... ఆనీళ్లు గుంటూరులో సంపద పెంచిందన్నారు చాలా రోజులవరకు తెలంగాణ ప్రజలకు గోదావరి ప్రవహిస్తున్నదని తెలువదని నీళ్లతోని వ్యవసాయం తెలువదు.. బోర్లు వేసి వేసి రైతు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆంధ్రానాయకుల మోచేతి నీళ్లు తాగుకుంట ఉన్నారని విమర్శించారు తెలంగాణ వస్తేనే ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కారం అవుతుందని KCR ఇక్కడి నుండే గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమం ప్రారంభించిండాని 14 ఏండ్లు మడమ తిప్పని పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించిండన్నారు తెలంగాణ వచ్చినాంక రైతుల కరెంటు సమస్య పరిష్కరించి 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చిండు.. రైతు కేంద్రంగా KCR పనిచేసిండని రైతుకు పెట్టుబడి సాయం చేయాలనే ఆలోచన లోంచి ఉట్టిందే రైతు బంధు పథకం.. 72 వేల కోట్లు.. 11 దాఫాల్లో రైతులకు రైతుబంధు సహాయం అందించిన మహానాయకుడన్నారు చరిత్రలో రైతులకు డబ్బులు ఇచ్చిన ఏకైక నాయకుడు KCR.అని రైతు బంధు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది... రైతు ఆత్మగౌరవం నిలబెట్టాడన్నారు కరోనా సమయం లోరైతు బంధు ఇచ్చారని అన్నారు రేవంత్ సర్కార్ మూడు పంటలకు రైతు భరోసా యిస్తా అని ప్రగల్బాలు లికిండన్నారు మోసపోవుడు ప్రజల లక్షణం అని చెప్పిన రేవంత్ రెడ్డి చెప్పినట్టే చేసిండని నాట్లప్పుడు కాదు..ఓట్లప్పుడు ఇస్తాఅంటడు మెస్సిపక్కకు కూసునేందుకు వందల కోట్లు ఖర్చు చేసిండని అడ్డగోలు ఖర్చులు చేస్తున్నరు.. రేవంత్ సర్కార్..ముఖ్యమంత్రి.. మంత్రులు ఎవరికి వారు.. ఎక్కడికి అక్కడ దోచుకుంటున్నారని రైతు బంధు పథకాన్ని నిర్వీర్యం చేసిండు..సిద్దిపేట మీద.. ప్రజలమీద ప్రేమ ఉంది గ నకే హరీష్ రావు సిద్దిపేట ను అద్భుతంగా అభివృద్ధి చేసిండు..రేవంత్ రెడ్డికి ప్రజల మీద.. తెలంగాణ రాష్ట్రం మీ్మద ప్రేమలేదు KCR మళ్ళీ అధికారం లోకి వచ్చి ఉంటే పాలమూరు. రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయ్యేది.. రేవంత్ రెడ్డి KCR మీద కక్ష తో కాళేశ్వరం ప్రాజెక్టును పండ వెట్టిండు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతుభీమా కింద 5 లక్షలు ఇచ్చి ఆదుకున్నడు KCR...రేవంత్ రెడ్డి రౌడీ ఇక్కడ. రైతు వ్యతిరేక మోడీ అక్కడ.. ఇద్దరూకలిసి రైతులను ముంచింద్రు.. రేవంత్ రెడ్డి పొద్దంతా కాంగ్రెస్..రాత్రి కాగానే BJP కాంగ్రెస్ కాషాయం కలిసి పోయాయి బడే భాయ్... చోటే భాయ్ ఒక్కటైంద్రు..ఉచిత కరెంటు ఎత్తు వేసే కుట్ర జరుగుతున్నది.. వ్యవసాయ మోటట్లకు మీటర్లు పెట్టేఆలోచన చేస్తున్నారు.. అమెరికా నుండి పత్తి, సొయా, మొక్కజొన్న దిగుమతి చేసుకునేఒప్పందం పై మోడీ సంతకం చేసిండు..భారత దేశ రైతువెన్నముఖ విరిచేసే కుట్రజారుగుతోంది.. ప్రజలు ఆలోచించాలి ఎవరు నిజమైన రైతు బంధో... ఎవరు రైతు వ్యతిరేకో తెలుసుకోవాలి..నిజమైనరైతు బంధు కెసిఆర్ కు ప్రజలు మద్దతుగా నిలువాలి. రైతు వ్యతిరేక మోదీ.. రేవంత్ రెడ్డి లకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు
# ప్రతిష్టాత్మక శ్రీకారం



**గుమ్మడిదల, మార్చి 7( సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని గుమ్మడిదల పురపాలక సంఘం శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్దన్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పారిశుద్ధ్య పనులను ప్రారంభించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించి పట్టణాన్ని శుభ్రంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు వార్డుల వారీగా లక్ష్యాలను నిర్దేశించి పనులు చేపడతామని తెలిపారు. కేవలం పారిశుద్ధ్యమే కాకుండా వీధి దీపాలు, మంచినీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టి నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో నీరు నిల్వకు కారణమవుతున్న అడ్డంకులను తొలగించడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో గుమ్మడిదల మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, చక్రపాణి, సురభి కుమార్, కత్తుల రమేష్, అభి శెట్టి రాజశేఖర్, సరెడ్డి గారి పద్మ, ఆకుల మాధవి, ప్రమీల, సోనీ, నిర్మల, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భగీరత ప్రయత్నం



**ఝరాసంఘం, మార్చ్ 7{సిరిన్యూస్}** వేసవి కాలంలో ఎండుతున్న భూగర్భ జలాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చే ప్రయత్నంలో కుప్పానగర్ గ్రామంలో సర్పంచ్ రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఎంపీ నిధుల తో అవసరం ఉన్న చోట్ల బోర్లు తవ్వించారు.గ్రామంలో ఉన్న నీటి సమస్యను ఎంపీ గారి ద్రుష్టి తీసుకెళ్లిన గ్రామ సర్పంచ్, వెంటనే స్పందించి అవసరం ఉన్న ప్రతి వాడలో ఎంపీ గారి నిధులతో బోర్లు వేయించి ప్రజల కస్టాన్ని తీర్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాఘవేంద్ర,గ్రామ సర్పంచ్ రాజుకుమార్, స్వామి ఉపసర్పంచ్ వాహబ్,వార్డు సభ్యులు లాలు, సంగమేశ్వర్, క్రిష్ణ, యాదగిరి, వేణు,సుధాకర్,నిజముద్దీన్, ప్రకాష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## నల్లవల్లి ఉన్నత పాఠశాలలో
# తాగునీటి సమస్యకు పరిష్కారం



**గుమ్మడిదల, మార్చి 7 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి సమస్య ఉందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామ యువకులు గ్రామ ప్రతినిధులు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావడం జరిగింది, పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావించి స్వంత ఖర్చులతో బోరు వేయించినట్లు సర్పంచ్ కొరివి త్రవ్వింపునకు చర్యలు రాణి సురేష్ తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులతో నీటి మోటారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రోళ్ల పోచయ్య, వార్డు సభ్యులు కుమ్మరి ఆంజనేయులు, ఎర్రోళ్ల రజని జితేందర్, బొడ్డు పద్మకృష్ణ, దిలీప్ గౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో ప్రత్యేక వైద్య శిబిరం



**గుమ్మడిదల, మార్చి 7 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్టు వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 223 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా 12 మందిని మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు. అలాగే స్థానిక మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి,, మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్లు కత్తుల రమేష్ ఆకుల మాధవి, సరెడ్డిగారి పద్మ, పొన్నాల ప్రమీల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్, ఆరోగ్య సిబ్బంది, స్పెషలిస్ట్ డాక్టర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలకు కొండంత అండ కొత్త ముక్తా బాయ్



**వెల్దుర్తి, మార్చ్ 07,(సిరి న్యూస్):** అనునిత్యం మహిళలకు నేనున్నానంటున్న మహిళ ఉపాధ్యక్షురాలు కొత్త ముక్తా బాయ్ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నకు చెందిన మహిళా జెండర్ అధ్యక్షురాలు కొత్త ముక్తాబాయ్ 26 ఏళ్లుగా మహిళల సమస్యలు పరిష్కరిస్తుంది. బాధలు పడుతున్న మహిళలకు నేనున్నానని కొండంత ధైర్యం చెబుతుంది ఆమె మహిళా జెండర్ అధ్యక్షురాలు కొత్త ముక్తా బాయ్ . జిల్లా వాసులకు ఆమె పేరు సుపరిచితమే. ఆమె గృహహింస, వరకట్న నిషేధం, బాల్య వివాహాలపై తీవ్రస్థాయిలో గలమెత్తింది. మహిళలకు అక్షర జ్ఞానం అవసరమని అవగాహన కల్పించింది. జిల్లాల్లో వేలాది సమస్యలు పరిష్కరించింది. ఆమె కృషి.... పట్టుదల చూసిన ప్రముఖులు జాతీయస్థాయి సావిత్రిబాయి పూలే అవార్డుతో సత్కరించారు. ఆమె ఎందరుకు ఆదర్శం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అత్యున్నత మహోన్నతమైన వ్యక్తులు ద్వారా ఎన్నో పురస్కారాలు అందుకున్న మహిళ ముక్తా బాయ్. వెల్దుర్తి గ్రామానికి చెందిన ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మహిళా సమైక్య సమావేశాల్లో పాల్గొని ఎందరో మహిళలకు సమాజంలో జరుగుతున్న అన్యాయం అరాచకాల గురించి వివరిస్తూ, మహిళలను ఉత్తేజపరుస్తూ సమైక్య సంఘం అభివృద్ధి చెందడానికి కూడా ఎంతో కృషి చేశారు. మహిళ జెండర్ కొత్త ముక్తాబాయికి మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో విశ్వకళా నంది పురస్కారాన్ని సుందరయ్య కళా భావన లో అందజేశారు. మహిళా సమస్యల పట్ల స్పందిస్తూ చేసిన సేవలకు గుర్తింపు అవార్డులు రావడం మరింత బాధ్యతను పెంచిందని ఆమె తెలియజేశారు, బాల్య వివాహాలను అడ్డుకోవడం, మహిళల పట్ల జరిగే గృహహింస, అదనపు కట్న వేధింపుల, భార్యాభర్తల గొడవలు, పరిష్కరించడం, విద్యార్థుల పట్ల జరిగే ర్యాగింగ్ వంటి సామాజిక సేవలో ప్రతిక్షణం స్పందిస్తూ అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నుంచి మొదలుకొని ఇప్పటి తెలంగాణ ప్రభుత్వంతో ప్రశంసలు అందుకొని ఎన్నో పురస్కారాలు అందుకొని ఆమె తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతులను తెచ్చి పెట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ మెదక్ జిల్లా జెండర్ తరపున జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు గౌరవం, సమాన హక్కులు,అవకాశాలు లభించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదని పేర్కొన్నారు. నేటి మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయాలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసం, పట్టుదల, సంకల్పంతో ముందుకు సాగితే దేశ అభివృద్ధిలో మరింత భాగస్వాములు అవుతారని అన్నారు. మహిళల భద్రత, రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ సంయుక్తంగా అనేక





కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో షీ టీమ్స్, కళాజాత బృందాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లాలో ముక్తభాయ్ అంటే ఆపదలో ఉన్న మహిళలకు ఒక అక్కగా, తల్లిగా లాభపేక్ష లేకుండా స్పందిస్తూ అనునిత్యం మహిళలకు అండదండంగా ఉంటూ సామాజిక సేవే దృక్పథంతో ప్రతినిత్యం పనిచేస్తున్నారు.

# గీతా స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**తూప్రాన్ మార్చ్ 7 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా శనివారం రోజు చిన్నారుల చే ఘనంగా నిర్వహించారు చిన్నారులు వారి అలంకరణలతో ఆనందోత్సవాల మధ్య ఒకరిని ఒకరు చూస్తూ మురిసి పోయారు పిల్లల ఎదుగుదలను ప్రదర్శించే ఒక గర్వించదగ్గ సందర్భం ఆడుతూ పాడుతూ నేర్చుకునే చిన్న పిల్లల మొదటి మైలురాయి వారి ఎదుగుదలను అభ్యసన ప్రయాణాన్ని వేడుకగా జరుపుకునే ఒక ముఖ్యమైన సందర్భం చిన్నారులు నేర్చుకున్న తొలి దశకు ముగింపు మరియు ప్రాథమిక పాఠశాల లోకి అడుగుపెట్టే కొత్త ప్రయాణానికి గీతా స్కూల్ ప్రాంగణం అందంగా ముస్తాబయింది చిన్న చిన్న కాప్స్ గౌన్లు ధరించి పిల్లలు చేసిన ప్రదర్శనలు తల్లి ద ండ్రుల కు మ ధుర మైన జ్ఞాప కాల ను మిగిల్చాయి ఈ స ంద ర్భంగా



పాఠశాల చైర్మన్ పి. ఉష మాట్లాడుతూ ఈ వేడుక పిల్లలలో చదువుపై ఆసక్తిని నేర్చుకోవాలనే ఉత్సాహాన్ని పెంపొందిస్తాయన్నారుఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామాంజనేయులు డైరెక్టర్ భరత్ మౌనిక రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్త ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్ ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ శాంతి ఉపాధ్యాయినులు చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసారు

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై మహాధర్నా



**తూప్రాన్ మార్చ్ 7 సిరి న్యూస్** తూప్రాన్ మండలం లోని విద్యుత్ ఆర్టిజన్ ఉమ్మడి మెదక్ జిల్లా టీ వీ ఏ ఈ జేఏసీ కన్వీనర్ సాదుల్ శనివారం రోజు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ మంగళవారం రోజున హైదరాబాద్ టీజీఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ ఆఫీస్ ముందు రాష్ట్ర టి వి ఏ ఈ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల తో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్ కార్మికులకు అందరికి కూడా కన్వర్షన్ కావాలి ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలి విద్యుత్ సంస్థలో 04-12-2016కు ముందు అన్ని అర్హతలు ఉండి ఆర్టిజన్లుగా గుర్తించని వారందరినీ ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించాలి టీజీ ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ కంపెనీలో పరిధిలో పనిచేస్తున్న ఆన్ మన్ కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలి విద్యుత్ సంస్థలో మీటర్ రీడలో ఎస్ పి ఎన్ పి ఏ గార్డెన్ సెక్యూరిటీ మరియు ఏపీ టీఎస్ విజిలెన్స్ తదితర విభాగాలలో పని చేస్తున్న వారందరికీ జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు 30 రోజుల పని దినాలను వర్తింపజేయాలని డిమాండ్ల సాధనకై కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా.నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## సరైన నష్టపరిహారం చెల్లించకపోతే

# భూములు ప్రభుత్వానికి ఇవ్వం



**రామాయంపేట, మార్చి 7 (సిరి న్యూస్..)** బైపాస్ రోడ్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని, రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 765 డిజి మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు కోరారు. మాకు నష్టపరిహారం విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. గతంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాతో సమావేశం ఏర్పాటు చేసి తగిన నష్టపరిహారం ఇస్తామని హామీ ఇవ్వడంతో తాము రోడ్డు నిర్మాణానికి అంగీకరించాము.. కానీ మాకు ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారం చెల్లించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది.. 2022 సంవత్సరంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నివేదిక ప్రకారం భూముల విలువ గజం మెదక్ రోడ్ లో 7000 రూపాయలు ఉండగా మాకు ఇచ్చిన నోటీసుల ప్రకారం 2000 మాత్రమే చెల్లిస్తున్నారు. 7000×3= 21000 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 2000 ఇవ్వడం వల్ల మేము తీవ్రంగా నష్టపోతున్నాం, హైదరాబాద్ రోడ్ లో గజం రిజిస్టర్ వెలివేషన్ ప్రకారం 5000 ఉండగా , 15వేల రూపాయలు చెల్లించాల్సింది పోయి కేవలం 2500 మాత్రమే చెల్లిస్తున్నారు దీంతో నష్టపోతున్నాము, అంతే కాకుండా వ్యవసాయ భూమికి ఎకరాకు కేవలం 8 లక్షల 50 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు, హెచ్ఎండిఏ పరిధిలోని R, R, R లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు 45 లక్షల రూపాయలు చెల్లిస్తుంది, మాకు 8,50,000 చెల్లించడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం, బోరు బావుల విషయంలో కూడా మాకు నష్టం జరుగుతుంది. కావున నష్టపరిహారం చెల్లించడంలో అన్యాయం జరుగుతుంది. కాబట్టి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము. వ్యవసాయ భూములు కూడా ఫ్లాట్ ధరతో సమానంగా నష్టపరిహారం చెల్లించాలి, మాకు ఇచ్చిన హామీ మేరకు మెదక్ రోడ్డులో గజంకు 21 వేల రూపాయల నష్టపరిహారం, హైదరాబాద్ రోడ్ లో పదిహేను వేల రూపాయలకు గజం చొప్పున నష్టపరిహారం చెల్లించాలి, ఎకరం భూమికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి, మెదక్ చౌరస్తా నుండి దౌల్తాబాద్ చౌరస్తా వరకు ఎలాంటి బ్రిడ్జి నిర్మాణం లేకుండా మాకు ఇచ్చిన హామీ మేరకు కింది నుండే రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి.. మాకు సరైన నష్టపరిహారం చెల్లించినట్లయితేనే మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.. లేనిపక్షంలో మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని బాధిత రైతులు స్పష్టం చేశారు.

# మహిళలు మహారాణులు









**కొల్చారం మార్చ్ 07 (సిరి న్యూస్)** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సిరి ప్రత్యేక కథనం ప్రత్యేక కథనం మహిళలే మహారాణులు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా వరిగుంతం గ్రామ సర్పంచిగాజిల్లా పరిషత్ శ్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం తెలంగాణ రాష్ట్ర సమితిలో సుదీర్ఘంగా పని చేసిన అనుభవం ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ చొరవతో అపూర్వ రాజకీయ అనుభూవం కలిగిన నేత ఆమె పీజీ బీఈడీ పూర్తి చేసి ఉపాధ్యాయురాలుగా కావాలనుకున్న ఆమె ధ్యేయం కానీ రాజకీయంగా భర్త సంతోష్ కుమార్ చొరవతో ప్రజలకు సేవ మంచి చేయాలన్న సదుద్దేశంతో 2014 నుండి 2019 వరకు వరిగుంతం గ్రామ ఎంపీటీసీగా అదే సమయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా తరువాత ఆరు నెలలపాటు వరిగంతం గ్రామ సర్పంచిగా పనిచేసే కొల్చారం మండల జడ్పిటిసి సభ్యురాలిగా పనిచేశారు అప్పుడే జిల్లా ప్రణాళిక సంఘంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికై భారతీయ రాష్ట్ర సమితి పార్టీలు చురుగ్గా పనిచేస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు మహిళలే మహారాణులు మహిళ అనుకుంటే సాధ్యం కానిది లేదని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ కీలక పాత్ర పోషించిన ఘనత ముత్యం గారి మేఘమాలదే అనంతరం ప్రతిపక్షంలో ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ మహిళా సాధికారత కోసం పని చేస్తున్న నేత నాయకురాలు జడ్పిటిసి మాజీ సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్. మొట్టమొదటి మహిళా సర్పంచ్ గోదావరి 2006లో ప్రధాన మంత్రి వాజ్పేయి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు కొల్చారం మండల పరిధిలోని కిస్టాపూర్ గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ అయినప్పటికీ అప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉండడంతో ఇరువురు అభ్యర్థులు సమానంగా వచ్చినారు కావడంతో ఇద్దరు రెండు సంవత్సరాల రెండు సంవత్సరాల చేయాలని ప్రతిపాదన చేయగా గోదావరి గారు తిరస్కరించారు అనంతరం 2001 నుండి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రెండవసారి సర్పంచిగా ఎన్నికయ్యారు అప్పుడు జరిగిన ఎన్నికలలో ఏ పార్టీకి వార్డు మెంబర్లు కూడా లేకపోయారు. అప్పట్లో రామాయంపేట ఎమ్మెల్యే వాసిరెడ్డి ఉండడం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి వాజ్పేయి ఉండడంతో తమ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు చేయించుకున్నారు దీంతోపాటు అప్పటి కలెక్టర్ లతా కృష్ణారావును కలిసి మహిళా సంఘాలు ఉండటం జిల్లా కలెక్టర్ కలవడంతో 20 గ్రూపులకు 25వేల చొప్పున ప్రతి సంఘానికి సబ్సిడీపై ఇప్పించిన ఘనత అప్పట్లోనే ఉమ్మడి రాష్ట్రంలో టెలికం అడ్వైసింగ్ మెంబర్ గా పని చేశారు 2019లో నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ రెడ్డి సహకారంతో సర్పంచిగా ముచ్చటగా మూడోసారి గెలిచారు అంతకుముందు సమ రైతులకు సాగునీరు కోసం సిస్టర్ పూర్ నుండి మెదక్ వరకు పాదయాత్ర నిర్వహించి రైతులకు సాగునీటి అందించిన ఘనత 2006లోనే అప్పటి ప్రధానమంత్రి వాజ్పేయి ఉత్తమ సర్పంచిగా ప్రశంసా పత్రం పొందారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు గోదావరి సిరి తో అన్నారు మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్ కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామానికి చెందిన మంజుల కాశీనాథ్ ఎంపీటీసీగా గెలుపొంది మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఐదు సంవత్సరాలు చేశారు గౌరవ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు





# ఏఎస్ హెచ్ఆర్ఏఈ, ఎస్వీఈఎస్ విద్యార్థి శాఖల సంస్థాపన వేడుక



**నర్సాపూర్ మార్చి 7 (సిరి న్యూస్)** అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్,రిఫ్రిజిరేటింగ్ అండ్ ఎయిర్‌కండిషనింగ్ ఇంజనీర్స్ (ASHRAE) ఎస్వీఈఎస్ విద్యార్థి శాఖల సంస్థాపన వేడుక శనివారం బీవీఆర్ఐటి కళాశాలలో నిర్వహించారు ASHRAE అధ్యక్షుడు మిస్టర్ బిల్ మెక్క్వాడే పాల్గొన్నారు ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్త HVAC సమాజంతో సహకారం కొత్త అధ్యాయం ప్రారంభం ప్రముఖులు, అధ్యాపక సభ్యులు, విద్యార్థులను ఒకచోట చేర్చింది. ఈ వేడుకలో, కొత్తగా ఏర్పడిన BVRIT నర్సాపూర్, BVRIT హైదరాబాద్ SVCW భీమవరం విద్యార్థి సంఘాలు అధికారికంగా స్థాపించబడ్డాయి. ఇందులో విద్యార్థులు విద్యార్థి సంఘాలనుబాధ్యతాయుతంగా నడిపించడానికి సంస్థ యొక్క లక్ష్యానికితోడ్పడటానికి తమ నిబద్ధతను ప్రతిజ్ఞ చేశారు. ASHRAE అధ్యక్షుడు మిస్టర్ బిల్ మెక్క్వాడే విద్యాసంస్థలను సందర్శించడానికి ,విద్యార్థులతో సంభాషించడానికి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు, పరిశ్రమ భవిష్యత్తుగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల వేగవంతమైన విస్తరణ గురించి, ముఖ్యంగా డేటా కేంద్రాలు మరియు ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థల వృద్ధి , హెచ్‌విఎసి సాంకేతికతల డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ASHRAE అధ్యాయాలు నిపుణులు,విద్యార్థులను కలిసి కనెక్ట్ అవ్వడానికి పెరగడానికి వీలు కల్పిస్తాయని అన్నారు విద్యాపరమైన అభ్యాసాల నుండి వృత్తిపరమైన వృత్తిలకు మారడంలో వారికి సహాయపడటానికి రూపొందించిన వివిధ కార్యక్రమాల ద్వారా ASHRAE విద్యార్థులకు మద్దతు ఇస్తూనే ఉంటుందని అన్నారు. ప్రిన్సిపాల్ Dr. సంజయ్ దూబే ఈ సంస్థలో ASHRAE విద్యార్థి శాఖను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అతను హెచ్‌విఎసి పరిశ్రమ యొక్క వేగవంతమైన వృద్ధిని ప్రముఖంగా ప్రస్తావించారు, ఏఎస్‌హెచ్ఆర్ ఈ అధ్యాయం ఉండటం విద్యార్థి సంఘానికి విలువైన పరిచయాన్ని అందిస్తుందని అన్నారు వేమా రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం లాంఛనప్రాయమైనది కాదని, సంస్థలు, విద్యార్థి సంఘానికి ఒక మైలురాయి అని ఆయన వ్యాఖ్యానించారు.కొత్తగా స్థాపించబడిన విద్యార్థి శాఖలు ఇప్పుడు 132+ దేశాలలో విస్తరించి ఉన్న ప్రపంచ సమాజంలో భాగమై, స్థిరమైన, బాధ్యతాయుతమైన సాంకేతిక పురోగతి, వాతావరణ అవగాహన వంటి ఉమ్మడి విలువలతో ఏకమవుతాయని అన్నారు విద్యార్థులు తమ జ్ఞానం,సాంకేతిక నైపుణ్యాలను విస్తరించుకోవడానికి ASHRAE వేదికను ఉపయోగించాలని అన్నారు. Dr. కపిలన్, ప్రాంతీయ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, HVAC వంటి వ్యవస్థలు యాంత్రిక, విద్యుత్ మరియు సివిల్ ఇంజనీరింగ్ వంటి బహుళ ఇంజనీరింగ్ విభాగాలను ఎలా కలుపుతాయో చెప్పారు. భారత దేశం యొక్క వేగవంతమైన అభివృద్ధి పట్టణీకరణతో, హెచ్‌విఎసి వ్యవస్థలకు గిరాకీ గణనీయంగా పెరుగుతోందని, ఇది ఇంజనీరింగ్ విద్యార్థులకు అనేక వృత్తి అవకాశాలను అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని Dr. వి. మురళీ కృష్ణ, Dr. ఎ. వరుణ్, Dr. R.ముత్తలగు విజయవంతంగా సమన్వయం చేశారు ASHRAE విద్యార్థి అధ్యాయాలను విజయవంతంగా స్థాపించడంలో సహకరించిన ప్రముఖులు, అధ్యాపక సభ్యులు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాభివృద్ధికి మెడ్వాన్ సంస్థ కృషి అమోఘం

- **ఇంద్రేశం కౌన్సిలర్ అంతి రెడ్డి**
- **వీకర్ సెక్షన్ కాలనీ పాఠశాలలో ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ**



**పటాన్ చెరు, మార్చి 7, (సిరి న్యూస్):** పాఠశాల ల అభ్యున్నతికి మెడ్వాన్ ఎన్ జీ ఓ సంస్థ చేస్తున్న కృషి అమోఘం అని అని ఇంద్రేశం మున్సిపల్ కౌన్సిలర్ అంతి రెడ్డి అన్నారు. శనివారం నాడు పటాన్ చెరు మండలం లోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మెడ్వాన్ ఎన్ జీ ఓ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంద్రేశం కౌన్సిలర్ అంతి రెడ్డి మాట్లాడుతూ మెడ్వాన్ సంస్థ చేపట్టిన అన్ని కార్య క్రమాలు ప్రజా సంక్షేమ కోసం ఉంటున్నాయన్నారు. ఇక్కడ మోడల్ స్కూల్ ప్రాజెక్ట్ లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ఎడ్యుకేషనల్ కిట్స్ (బ్యాగులు, నోటు బుక్స్, షూస్, సాక్స్, టైలు, బెల్టులు)తో పాటు స్పోర్ట్స్ మెటీరియల్ ను కూడా ఆయన అందజేశారు. ఇంకా కౌన్సిలర్ అంతి రెడ్డి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా మెడ్వాన్ సంస్థ పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఎడ్యుకేషనల్ కిట్స్ అందించడం, పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించడం, అదనపు తరగతి గదులను నిర్మించడం వంటి పనులు చేపట్టడంతో పాఠశాల అభివృద్ధి చెందిందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాల వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మెడ్వాన్ ఎన్ జీ ఓ సంస్థ డైరెక్టర్ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత నిచ్చామని తెలిపారు. విద్యార్థుల చదువుకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ అంతి రెడ్డి అందిస్తున్న సహకారం వల్లే ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించ గలిగామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, సంధ్య, గ్రామ పెద్దలు నాగేష్, రాములు, లోకేష్, సాయులు, సర్ధార్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.




## మారుతున్న కాలంలో
# మగువ లే అందరికి ఆదర్శం



**కల్హేర్, మార్చి 7, (సిరి న్యూస్):** మారుతున్న కాలంలో మగువ లే అందరికి ఆదర్శం గా నిలుస్తున్నారని మండల విద్యాధికారి బొర్ర సురేష్ అన్నారు. శనివారం కల్హేర్ మండల కేంద్రం లో మహిళా ఉపాధ్యాయులందరూ కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బొర్ర సురేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అత్యున్నత చదువులు చదివి ఉన్నత పదవులలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. దానికి సావిత్రి బాయి పూలే కారణం అని, పురుషులతో ఏమాత్రం తీసి పోకుండా అవినీతి అక్రమాలను అడ్డు కుంటున్నారంటే దానికి వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి ఆదర్శం అని అన్నారు. మాతృదేవోభవ అన్నారంటే ఈ సమాజ మాతృ మూర్తులకు ఎంతగా ప్రాధాన్యత ఇచ్చిందో అర్థమవుతుందని చెప్పారు. ప్రతి మగవాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని, ఈనాడు మహిళలు అన్ని రంగాలలో అందుకే రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, రామ్ మోహన్ రావు, వాణిశ్రీ, జ్యోతి, వాణిశ్రీ పాల్గొన్నారు.

# గజ్వేల్ తహసీల్దార్ అవినీతి బట్టబయలు

- **ఏసీబీ దాడుల్లో కోట్ల ఆస్తులు వెలుగులోకి**
- **ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తహసీల్దార్ శ్రవణ్ కుమార్ అరెస్ట్**



**మెదక్ బ్యూరో / గజ్వేల్:మార్చి07(సిరి న్యూస్)** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండల తహసీల్దార్ కమటం శ్రవణ్ కుమార్ ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసులోఅవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల చేతికి చిక్కారు.విశ్వసనీయ సమాచారంతో ఆయన నివాసం సహా పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున ఏసీబీ బృందాలు సమన్వయంతో సోదాలు నిర్వహించాయి.ఈ దాడుల్లో భారీగా స్థిరచర ఆస్తులకు సంబంధించిన పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ సుమారు రూ.4 కోట్లకు పైగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని సమాచారం.దర్యాప్తులో అధికారరాన్ని దుర్వినియోగం చేసి అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమికంగా తేలిందని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. అనంతరం శ్రవణ్ కుమార్‌ను అరెస్ట్ చేసి అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు.

**బయటపడ్డ ఆస్తులు**

ఏసీబి దాడుల్లో కోట్లాది రూపాయల ఆస్తులు బయటపడ్డాయి.కరీంనగర్ పట్టణంలో 2 ఇళ్లు, 6 ఫ్లాట్లు ఉన్న అపార్ట్‌మెంట్ భవనం 4 ఖాళీ ప్లాట్లుఉన్నట్లు గుర్తించారు. వీటి స్థిర ఆస్తుల విలువ : రూ.2.47 కోట్లు ఉంటుందని తెలుస్తోంది.రూ.30 లక్షలు విలువచేసే కారు, రూ 1.60 లక్షల 2 ద్విచక్ర వాహనాలు,రూ. 4.20లక్షల బంగారు ఆభరణాలు,నగదు రూ.11.90 లక్షలు లభ్యమయ్యాయి. వీటి మొత్తం విలువ :రూ.4 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం.ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాలను పరిశీలిస్తున్నారు. మరిన్ని ఆస్తులు, పెట్టుబడులు ఉన్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఇతరుల ప్రమేయం ఉందా అనే అంశంపైనా విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

# పదవ తరగతే ప్రామాణికం.!



- కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు
- ప్రణాళిక ప్రకారం చదవాలి. 10 వ తరగతి విద్యార్థులకు దిశ నిర్దేశం
- 103 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిని
- శ్రీ సత్యసాయి సేవా సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు. శిరీగే ప్రభాకర్

**మెదక్ మార్చి07(సిరిన్యూస్)** పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుతేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు శిరీష ప్రభాకర్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు.శనివారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో పదవ తరగతి విద్యార్థులకు భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వారి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న 103 మంది 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరూ కూడా ఒక ప్రణాళిక ప్రకారం చదివి పరీక్ష హాల్లో ఎలాంటి బయో ఆందోళనకు మరియు ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు.కఠిన మైన విషయాలపై దృష్టి సాధించి.. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలన్నిటిని మరొకసారి ఉదయం వేళ బాగా ప్రాక్టీస్ చేస్తూ పరీక్షల్లో సులభమైన ప్రశ్నలు ముందుగా రాసి అక్షర దోషాలు లేకుండా పరీక్షల్లో రాసి అందరు కూడా మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ నెల రోజులపాటు విద్యార్థులందరూ కూడా మొబైల్ ఫోన్ లకు ,టీవీలకు దూరంగా ఉండాలని. విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు రాకుండా సరి అయిన పోషకాహారం తీసుకుంటూ విద్యార్థులందరూ పరీక్ష హాల్లోకి వెళ్లాలని ఆయన తెలిపారు. గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షకు హాజరయ్యే 103 విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించి 100% రిజల్ట్ వచ్చే విధంగా కష్టపడాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఫలితాల్లో మన పాఠశాల జిల్లాలోనే అగ్రస్థా




నంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ సత్యసాయి సేవా సమితి సభ్యులు నగేష్ మరియు మోటివేషన్ ఊరటి నరసింహులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్,పంతంగి శ్రీనివాస్, ఎల్ మల్లారెడ్డి,కొండల్ రెడ్డి ఎల్లం,రాజు,వినోద్,సంతోషి కుమారి,శ్రీనివాస్,శశి కుమార్, కృష్ణవేణి,చక్రపాణి,శశి కుమార్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు




**మాయంపేట, మార్చి (సిరిన్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా సూచించారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక రెండవ రోజు పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఒకటో వార్డు ఎస్సీ కాలనీ వద్ద పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య ప్రారంభించారు. రోడ్డు కిరువైపులా ఉన్న చెత్త చెదారాన్ని తొలగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పది రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని 99 రోజులపాటు విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్, వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, బైరం స్వప్న, దాకి శ్యామల, మద్దెల మాధవి, రవి నాయక్, కొక్కు ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, కంభంపాటి విప్లవ కుమార్,మున్సిపల్ మేనేజర్ రఘువరన్, ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## భీంరావుపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభం



**నార్సింగి, మార్చి 7 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని భీం రావు పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ కిష్ట జనార్ధన్, తహసీల్దార్ గ్రేస్ బాయి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిష్ట జనార్ధన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు. రూ.25 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీధర్, ఉప సర్పంచ్ గర్జన మనోహర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి జగదీష్, బోయిని భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి విస్తరణకు త్వరలో చర్యలు



**రామాయంపేట, మార్చి 7 (సిరి న్యూస్ )**రామాయంపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు పాలకవర్గం సభ్యులు శనివారం నాడు శ్రీకారం చుట్టారు.. ప్రధాన సమస్యగా భావించిన ప్రధాన రహదారి విస్తరణ కోసం పాలకవర్గం సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు. మెదక్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ వరకు మొదటి దశలో రోడ్డు విస్తరణ చేసేందుకు కాను ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానుల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారికి సమాచారం ఇస్తున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, జంగంపల్లి శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, నాయకులు పోచమ్మల గణేష్, దాకి స్వామి, చిలుక విరాట్, బీఆర్ఎస్ నాయకులు మద్దెల రమేష్, కంభంపాటి విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గర్భం దాల్చిన మైనర్

**పాపన్నపేట** అనారోగ్యంతో దవాఖానకు వెళ్లిన మైనర్ బాలిక గర్భవవతిగా తేలడంతో.. వైద్య సిబ్బంది ఫిర్యాదు మేరకు బాధ్యుడైన యువకునిపై ఫోక్సో కేసు నమోదు అయిన సంఘటన మండల వరిధిలోని ఓ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఓ మైనర్ బాలిక తమ స్వంత ఊళ్ళోని పాఠశాలలో చదువుకుంటుండగా, అదే గ్రామానికి వారి కులానికే చెందిన ఓ యువకుడు ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. ఇది నచ్చని బాలిక తల్లిదండ్రులు,ఆమెను జిల్లాలోని ఓ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారు. యేడాది క్రితం సదరు యువకుడు బాలికను,హాస్టల్ నుండి, హైద్రాబాద్ తీసుకెళ్ళి, అక్కడు కొంత కాలం గడిపాడు. ఆర్వాత మూడు నెలల క్రితం బాలికతో కలసి స్వగ్రామానికి వచ్చాడు. అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వక పోవడంతో,గ్రామంలో గుడిసె వేసుకొని, బాలికతో కలసి సహజీవనం చేశాడు.ఇటీవల బాలిక అస్వస్థతకు గురి కాగా,ఆమెను మెదక్లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అక్కడ జరిపిన వైద్య పరీక్షల్లో, ఆమె గర్భవతిగా తేలడంతో, ఆసుపత్రి వర్గాలు, బాలికను మైనర్గా గుర్తించి,పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువకుని పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.